

కొత్త వేవ్ 'బిఎఫ్7'పై భయం వద్దు : డిఎంహెచ్ఒ


ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతిలో ఏ వేవ్ వచ్చిన ఎదుర్కొనేందుకు జిల్లా వైద్య యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా వైద్యశాఖాధికారి డాక్టరు యు.శ్రీహరి తెలిపారు. స్థానిక డిఎంహెచ్‌వో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పడే ఇతర దేశాల్లో కరోనా మళ్లీ విజృంభిస్తుందని, దేశంలోకి ప్రవేశిస్తుందన్నారు. కొత్త వేవ్ బిఎఫ్7పై ప్రజలు భయపడాల్సిన పని లేదన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని వైద్య బృందాలను, ప్రైమరీ హెల్త్ సెంటర్లను, ఏఎన్ఎంలను అప్రమత్తం చేశామన్నారు. కరోనాను ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని రకాల మందులు, పరికరాలను సిద్ధం చేశామని తెలిపారు. బుధ, గురు, శుక్రవారాల్లో జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కరోనా పరీక్షలు నిర్వహించామని, ఎక్కడ పాజిటివ్ కేసులు లేవన్నారు. ప్రజలు కరోనా నిబంధనలు పాటించాలని, మాస్క్ వినియోగం, శానిటైజర్ వాడకం, సామాజిక దూరం పాటించాలని సూచించారు.

వెలుగులు నింపని 'కంటి వెలుగు'

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా 2019లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించేలా వైయస్సార్ కంటి వెలుగు పథకాన్ని తీసుకొచ్చింది. వృద్ధులకు కంటి వైద్య ప్రాథమిక పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు నిర్వహించేలా 2020 అక్టోబర్ 10న ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పథకాన్ని విద్యార్థులతో పాటు వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా విస్తరించారు. అప్పట్లో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ప్రాథమిక కంటి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని అర్బన్ హెల్త్ సెంటర్స్, పిహెచ్‌సి, సిహెచ్సీలలో వృద్ధులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.

విద్యార్థులతో పాటు, 60 ఏళ్లు దాటిన వృద్ధులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి శస్త్రచికిత్స చేయాలని, అద్దాలు అందజేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. మొదటి ఏడాది వైద్య పరీక్షలు నిర్వహించి అద్దాలు అవసరమయ్యే వారి జాబితాను, శస్త్ర చికిత్సలు అవసరమయ్యే వారి జాబితాలను వేర్వేరుగా సిద్ధం చేశారు. కరోనా కారణంగా ఈ పథకం మధ్యలోనే ఆగిపోయింది. నాడు అద్దాలు, శస్త్ర చికిత్సల



వైయస్సార్ కంటి వెలుగు పథకాన్ని జిల్లాలో ప్రారంభిస్తున్న అప్పటి జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ అధికారులు(ఫైల్ ఫోటో)

కోసం ఎంపిక చేసిన వారు దీర్ఘకాలం నిరీక్షించి సొంత ఖర్చులతో అద్దాలు, శాస్త్ర చికిత్సలు చేయించుకున్నారు.

జీతాలు అందక అల్లాడుతున్న సిబ్బంది

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైయస్సార్ కంటి వెలుగు పథకం కోసం ఆశ, ఏఎన్ఎం, ఎంపిహెచ్‌ఎస్ సిబ్బంది సాయంగా మరో పది మందిని తాత్కాలిక ప్రాతిపదికన విధుల్లోకి తీసుకున్నారు. ఇలా నియమించబడిన తాత్కాలిక సిబ్బంది ఏడాదిగా జీతాలందక అల్లాడు తున్నారు. జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. వీరికి సంబంధించిన నియామక ఉత్తర్వులు పొడిగించలేదు. జిల్లా అంధ్రప్రభ నివారణ సంస్థలో సిబ్బంది కొరత వెంటాడుతోంది.

దృష్టి లోపాలతో ఇబ్బందులు

దృష్టి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, వృద్ధుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైయస్సార్ కంటి వెలుగు పథకాన్ని కొనసాగించాలని విద్యార్థులు, వృద్ధులు కోరుతున్నారు. దృష్టిలోపాలతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తే వేలకు వేలు ఫీజుల రూపంలో చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించి అద్దాలు, శాస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా నిర్వహించాలని కోరుతున్నారు.

శ్రీ బాలాజీ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం

దేశంలోనే అత్యుత్తమ వైద్యసేవలకై...

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో దేశంలోనే అత్యుత్తమ చికిత్స అందించే వసతులతో తిరుపతిలో శ్రీబాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ (క్యాన్సర్ ఆసుపత్రి)ని నిర్మిస్తున్నామని, వచ్చే ఏడాది దసరాకు ముఖ్యమంత్రి చేతులు మీదుగా ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. టిటిడి ఆధ్వర్యంలో స్విమ్స్‌కు అనుబంధంగా అత్యుత్తమ సదుపాయాలు, చికిత్సలు అందించేలా నిర్మిస్తున్న క్యాన్సర్ ఆసుపత్రి ప్రగతిపై స్విమ్స్‌లో శుక్రవారం ఆయన ప్రముఖ వైద్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని సిఎం కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. పేద పిల్లలు గుండె వ్యాధులతో చనిపోకుండా ఉండా లనే లక్ష్యంతో తిరుపతిలో చిన్న పిల్లల గుండె చికిత్సల ఆసుపత్రి నిర్మించాలని తనను ఆదేశిం చారన్నారు. శ్రీవెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారి ఆశీస్సులతో ఈ ఆస్పత్రి పేదలకు గొప్ప వైద్య సేవలు అందిస్తోందన్నారు. ఆలోచన వచ్చిన నాలుగు నెలల్లోనే తమ వెంటపడి తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలో శ్రీపద్మావతి హృదయాలయం ఏర్పాటు చేయించి ఆయనే ప్రారంభించారన్నారు. ఇప్పటిదాకా వెయ్యి మందికి



పైగా పేద పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేసి వారికి కొత్త జీవితం ప్రసాదిం చారని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బర్డులో ఉచితంగా గ్రహణ మొర్రి, కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు చేసేలా ఏర్పాటు చేశారన్నారు. ఈ ఆపరేషన్ల వేగం పెంచేలా తరుచూ తమకు ఆదేశాలు జారీ చేశారన్నారు. క్యాన్సర్‌తో రాష్ట్రంలో ఏ ఒక్కరూ మరణించరాదనే ఉద్దేశంతో రాష్ట్రంలో తిరుపతి, గుంటూరు- విజయవాడ మధ్య, విశాఖపట్టణంలో క్యాన్సర్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని సిఎం నిర్ణయించారని గుర్తు చేశారు. ఇందుకోసం క్యాన్సర్ చికిత్సల ప్రముఖ వైద్యులు డాక్టరు నోరి దత్తాత్రేయుడును సలహాదారుగా నియమించా రన్నారు. శ్రీవారి ఆశీస్సులతో మొదట ఆసుపత్రిని తిరుపతిలో నిర్మించాలని నిర్ణయించామన్నారు. స్విమ్స్ అనుబంధంగా శ్రీబాలాజీ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి పూనుకున్నట్లు తెలిపారు. ఆసుపత్రి భవనాలు, ఇంజనీరింగ్ పనులు, డిజైన్ల ఖరారు లాంటి అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్ష చేసి దసరాకు ఆసుపత్రి ప్రారంభించేలా వర్క్‌ప్లాన్ చేయాలని టిటిడి జేఈవో సదాభార్గవికి సూచించారు. ఆసుపత్రి భవనాలకు సంబంధించి ఢిల్లీ, చెన్నయ్ నగరాలకు సంబంధించిన కన్సల్టెంట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పద్మశ్రీ డాక్టరు నోరి దత్తాత్రేయుడు, స్విమ్స్ డైరెక్టరు డాక్టరు వెంగమ్మ, కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్‌కుమార్, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి డాక్టరు హరికృష్ణ, క్యాన్సర్ ఆసుపత్రి ప్రత్యేకాధికారి డాక్టరు జయచంద్ర పాల్గొన్నారు.

పరిహారం పెంచేవరకూ పోరాటం

ఎకరాకు రూ.20 లక్షలివ్వాల్సిందే
'సాగరమాల' భూబాధితుల గోడు

ప్రజాశక్తి - ఓజిలి

'ప్రభుత్వం చెల్లిస్తామని చెబుతున్న నష్టపరిహారం ఏ మూలకూ సరిపోదు.. మా ప్రాంతంలో ఎకరా 20 లక్షలపైనే పోతోంది.. ఆరేడు లక్షలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటానంటే ఎలా..?.. ఎకరాకు రూ.20 లక్షలు ఇచ్చే వరకూ మా భూములను వదిలేది లేదు' అని సాగరమాల భూబాధితులు వాపోయారు. దశాబ్దాలుగా ఈ పంటలనే నమ్ముకుని బతుకుతున్నామని, అయితే అభివృద్ధి పేరుతో కారుచౌకగా మా పొలాలు లాక్కుంటే మేం ఎలా బతకాలి' అని వారు మండిపడుతున్నారు.

కేంద్ర ప్రభుత్వం సాగరమాల ప్రాజెక్టు ద్వారా కృష్ణపట్నం ఓడరేవు నుంచి బెంగుళూరు వరకూ ఆరు వరసల జాతీయ రహదారిని ఏర్పాటు చేస్తోంది. గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలోని నాయుడుపేట, కోట,చిల్లకూరు, ఓజిలి మండలంలోని భూబాధితుల నుంచి ప్రభుత్వం భూసేకరణ ముమ్మరం చేసింది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో 43 మంది భూబాధితులు తమ భూములను కోల్పోనున్నారు. ఈ భూముల్లో ఏడాదికి మూడు పంటలు పుష్కలంగా పండుతున్నాయి. నీటి బోర్లు ద్వారా సస్యశ్యామలంగా పండుతున్న భూముల్లో జాతీయ రహదారి రావడం వల్ల సన్నచిన్న కారు రైతులు సాగు భూములను కోల్పోయి తీవ్రంగా నష్టపోయి రోడ్డున పడే పరిస్థితి. తమకు వ్యవసాయ భూమే కీలకమని, పొలం నడిబొడ్డున రహదారి వస్తుండడంతో భూములు ముక్కలుగా మారి సాగుదలకు అనువుగా లేకుండా



మూడు పంటలు పండే సారవంతమైన పొలం

పోతుందన్నది వారి ఆవేదన. ఈ మార్గానికి చెంతనే మామిడి కాల్వ ఉంది. వరదల్లో కాల్వ పొంగి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. ఈ ప్రాంతంలో జాతీయ రహదారి ఏర్పడితే రైతులకు మరింత ప్రమాదం ఉంటుందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఎకరాకు ఏడెనిమిది లక్షలిచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తోందని, ఎకరా 20 లక్షలపైనే తమ ప్రాంతంలో ధర పలుకుతోందన్నది వారు చెబుతున్నారు. 20 లక్షలు ఇచ్చేవరకూ తాము పొలాలను వదులుకోడానికి సిద్ధంగా లేమని, తమ ప్రాణాలు పోయినా సిద్ధమేనని మండిపడుతున్నారు. మామిడికాల్వ వరద నీరు సజావుగా పారేలా చర్యలు చేపడితే రైతులకు కొంతమేర ఉపయోగమని తెలిపారు. రహదారికి ఇరువైపులా సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పరిహారం విషయం తేల్చకుండా రోడ్డు నిర్మాణం చేపడితే అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు.

ఎకరాకు రూ.20 లక్షలివ్వాలి : ఆరణి దిలీప్‌కుమార్‌రెడ్డి, కురుగొండ గ్రామం



సాగరమాల ప్రాజెక్టు ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదారి అభివద్ధికి మా భూములు ఇవ్వడం మాకు ఎటువంటి ఇబ్బంది లేదు. ప్రభుత్వం చెల్లించే నష్టపరిహారం ఏమాత్రం మాకు సరిపోదు. మేము భూములు కోల్పోతున్నాం. ప్రభుత్వం ఇచ్చే నగదుతో ఇతర ప్రాంతాల్లో భూములు కొనలేని పరిస్థితిలో ఉన్నాయి. భూబాధితులకు గిట్టుబాటు అయ్యే విధంగా నష్టపరిహారం చెల్లిస్తే సమస్యలే ఉండవు.

సర్వీసు రహదారి ఏర్పాటు చేయాలి

ఎ.భాస్కర్‌రెడ్డి, కురుగొండ



కష్ణపట్నం ఓడరేవుకు జాతీయ రహదారి ఏర్పాటు చేస్తూనే గ్రామస్తులకు అనువుగా సర్వీస్ రహదారులు ఏర్పాటు చేయాలి. వరదల సమయంలో మామిడి కాల్వ పొంగి రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. రైతులు నష్టపోకుండా మామిడి కాలువ నీరు పారుదల కోసం అడ్డంకులను తొలగించాలి. రైతులు ఆశించిన ధరలకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపడితే జాతీయ రహదారి ఏర్పాటు చేసుకున్నందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.



ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి : డిఆర్ఒ

చిత్తూరు అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన సేవలను అందించడం లో భాగంగా 'సుషసన్ సప్తహ్ ప్రషసన్ గావోన్ కి ఔర్' వారోత్సవాలను నిర్వహిస్తున్నామని డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని డిఆర్ఓ సమావేశపు మందిరంలో దేశ వ్యాప్తంగా ఈ నెల 19 నుండి 25 వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయిలో డిఆర్ఓ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు నేరుగా సేవలను అందించే శాఖలను గుర్తించామని, ఇందులో భాగంగా ఐసిడిఎస్, విద్యాశాఖ, డిఆర్‌డిఎ, డ్వామా శాఖలను ఎంచుకున్నామని తెలిపారు. ఇ- గవర్నెన్స్ ద్వారా అప్ డేట్ చేయాలని తెలిపారు. 'స్పందన' కార్యక్రమం ద్వారా అందించే సేవలను ఇ- గవర్నెన్స్ ద్వారా పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పి డి నాగ శైలజ, ఎన్ఐసి డిఐఓ సుధాకర్, డిప్యూటీ డీఈఓ చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

పోక్సో కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్



పోక్సో కేసులో ముద్దాయి బాలాజీకి జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు ఇచ్చారు. వివరాలిలా ఉన్నాయి. గంగవరం మండలం మారేడుపల్లి గ్రామ నివాసి ఎస్.మురళి కుమారుడు ఎస్.బాలాజీ (20) 2014లో అదే గ్రామానికి చెందిన బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. గంగవరం సిఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి రిమాండ్‌కు పంపారు. స్పెషల్ కోర్టు ఫర్ పోక్సో చార్జిషీట్ దాఖలు చేసింది. విచారణ అనంతరం జీవితఖైదు, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. ముద్దాయికి శిక్ష పడేందుకు కృషి చేసిన పలమనేరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్‌ను, గంగవరం ఎస్ఐ పివి సుధాకర్‌రెడ్డి, ఎఎస్ఐ కె.మనోహర్‌లను డిఎస్‌పి ఎన్.సుధాకర్‌రెడ్డి అభినందించారు.

చిత్తశుద్ధితో విధులు నిర్వహించండి


చిత్తూరు అర్బన్ :



ఉద్యోగ విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని నగర మేయర్ ఎస్. అముద సూచించారు. నగరపాలక సంస్థ పరిధిలో కారుణ్య నియామకాల ద్వారా ఇద్దరికి ఉద్యోగ నియామక పత్రాలను శుక్రవారం మేయర్ అందించారు. పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తూ కె. గంగయ్య, కె.బాలకష్ణలు మరణించారు. దీంతో కె.గంగయ్య కుమారుడు కె.శివ, కె.బాలకష్ణ భార్య కె. ఆదిలక్ష్మి లకు పారిశుద్ధ్య కార్మికులుగా ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. ఉద్యోగ విధులపై అవగాహన పెంచుకొని పనిచేయాలని సూచించారు.

తప్పుడు సర్టిఫికెట్లపై చర్యలు తీసుకోండి : వైఎస్ఆర్‌టిఎఫ్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్ : ఉపాధ్యాయుల బదిలీల్లో ప్రాధాన్యత కేటగిరీలో తప్పుడు పత్రాలను సమర్పించిన వాటిని పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.రెడ్డి శేఖర్‌రెడ్డి డిఇఒను కలిసి వినతిపత్రం అందించారు. చెవిటి, అంగవైకల్యం కలవారికి అర్హత లేకున్నా దరఖాస్తు చేశారని, ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు జబ్బులు గలవారి పూర్తి ఆధారాలను పరిశీలించి సామాన్య ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.ధనంజయరెడ్డి, ప్రధాన కార్యదర్శి జయకాంత్ పాల్గొన్నారు.



రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

చిత్తూరు అర్బన్: ఈనెల 25వ తేదీన జైన్ సంఘం నేతత్వంలో స్థానిక రాములవారి గుడి వీధిలోని జైన్ ప్రార్థనా మందిరంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు వైద్య పరీక్షలు తిరుపతి అరవింద్ ఐ ఆసుపత్రి వైద్యులు ఉచితంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ కు ఎంపికైన వారికి ఉచిత రవాణా భోజన సౌకర్యంతో ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని చిత్తూరు, పరిసర ప్రాంతాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు కేంద్ర విద్యుత్ శాఖా మంత్రి తిరుపతికి రాక

తిరుపతి టౌన్ : కేంద్ర విద్యుత్తు, పునరుత్పాదక విద్యుత్తు శాఖ మంత్రివర్యులు ఆర్కే సింగ్ తిరుమల తిరుపతిలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం 12:40 కు హైదరాబాద్ నుండి విమానంలో బయలుదేరి 1.55 గంటలకు తిరుపతి చేరుకుని తాజ్ హొటల్ నందు ఏర్పాటు చేసిన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సదరన్ రీజియన్ ట్రాన్స్మిషన్ సిస్టం పై సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు. అనంతరం శ్రీకాళహస్తి చేరుకొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి రాత్రికి తిరుమలలో బస చేయనున్నారని, మరుసటి రోజు ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న అనంతరం మధ్యాహ్నం 2.30 కు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని న్యూఢిల్లీకి వెళతారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : సుగుణమ్మ

తిరుపతి టౌన్ : టిడిపితోనే రాష్ట్రంలో అభివద్ధి సాధ్యమవుతుందని తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పేర్కొన్నారు. తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం అ ధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు సమక్షంలో 'ఇదేమి ఖర్మ' కార్యక్రమం జరిగింది. కర్నాల వీధి నుంచి కష్ణాపురం ఠానా వరకు వ్యాపారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ వైసీపీ పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారని, అప్పుడు ఈ కర్మ వదిలి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సురేంద్ర కుమార్ , పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ , తిరుపతి నగర పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు చినబాబు, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

తిరుమల ఘాట్‌లో చిరుత పిల్ల మృతి

తిరుమల : తిరుమల ఘాట్ రోడ్డులో చిరుతపులి పిల్ల మృతి చెందింది. శుక్రవారం వేకువ జామున 2వ ఘాట్ రోడ్డు లోని వినాయకుడి గుడి వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని మతిచెందినట్టు అధికారులు తెలిపారు. చిరుతపిల్ల మతదేహాన్ని జూపార్క్‌కు తరలించి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఖననం చేసినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.



రైతు ఎల్లప్ప కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి -పుంగనూరు

ఇటీవల ఏనుగుల దాడిలో మతి చెందిన ఎల్లప్ప కుటుంబానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త, రాష్ట్ర యువ నాయకుడు రామచంద్ర యాదవ్ ఆర్థిక సహాయం అందించారు. పుంగనూరు ఎల్ఐసి కాలనీలో గల ఆయన ఇంటి వద్ద జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పుంగనూరు నియోజకవర్గంలో ఏనుగుల దాడిలో కొద్ది రోజుల క్రితం సదుం మండలం గొల్లపల్లికి చెందిన ఎల్లప్ప మతి చెందాడు. జాతీయ రైతు దినోత్సవ పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులకు 25వేల ఆర్థిక సహాయం అందించారు. అలాగే నియోజకవర్గం లో పంట నష్టపోయిన వందమంది రైతులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేశారు . ఈ సందర్భంగా జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమానికి హాజరైన రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో పూర్తిగా చెరుకు పంట కనుమరుగైందన్నారు. మూతబడ్డ సుగర్ ఫ్యాక్టరీని పునః ప్రారంభించాలని, దీనికి



ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏనుగుల దాడులను అరికట్టడంలో వైసీపీ పూర్తిగా విఫలమైందని అన్నారు. నియోజకవర్గం లో రైతాంగానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తాన ఓన్నారు . అలాగే చౌడేపల్లి మండలం 29 ఏ చింతమగులపల్లి గ్రామంలో జానపద వత్తి కళాకారుడు నాగరాజా గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని మతి చెందాడు . వారి కుటుంబానికి రామచంద్ర యాదవ్ యూత్ టీం ఆధ్వర్యంలో తక్షణ సాయం కింద ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి వై టీం సభ్యులు రమేష్ యాదవ్, సాంబమూర్తి, ఆనంద, అనిల్ కుమార్ రెడ్డి, మునియాదవ్, ధనుంజయ, భాను పాల్గొన్నారు.

కార్మికులకు బకాయిలు చెల్లించాలి

ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ నిరసనదీక్షలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఆర్టీసీ ఉద్యోగ కార్మికులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తిరుపతి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. దీక్షలను ఉద్దేశించి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పరుశురాం, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఆర్‌టిసి ఉద్యోగ, కార్మికులకు ఆర్‌టిసి బకాయిలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఓటి బకాయిలు, అలవెన్సెలు వెంటనే ఇవ్వాలని, గతంలోలా ఆర్‌టిసి వైద్యాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసికి కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, విద్యుత్ బస్సులను ఆర్‌టిసికే



కేటాయించాలని డిమాండు చేశారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులను, ఆన్ కాల్ డ్రైవర్లను రెగ్యులర్ చేయాలని, ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రమోషన్ సాకుతో 2096 మందికి నిలిపేసిన పిఆర్‌సి ఫిక్సేషన్ అమలు చేయాలన్నారు. తిరుపతిలో నూతన ఆసుపత్రిని నిర్మించాలని కోరారు. 55 సంవత్సరాలు దాటిన డ్రైవర్లకు ఘాట్‌రోడ్డు నుంచి మిన హాయింపు ఇవ్వాలన్నారు. వెహికల్ కండీషన్ మెరుగు పరిచి, స్పేర్‌పార్ట్స్ అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవా లన్నారు. అప్పీల్సు, ట్రాన్స్‌ఫర్స్, సీనియారిటీ, మెడికల్ గైడ్‌లైన్ విడుదల చేయాలని కోరారు. సింగల్ క్రూ డ్యూటీలను రద్దు చేయాలని, స్క్వాడ్‌లో పని చేసే సిబ్బందికి 5 రోజుల పని విధానం రద్దు చేసి డివో, ఎన్‌వో, స్టాప్ డ్యూటీలు అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డి.మల్లి కార్జున, కార్యదర్శి శివకుమార్, సుధాకర్, పి.మునిరత్నం, రమణయ్య, శ్రీనివాసులు, రవికుమార్, ఆర్.కృష్ణయ్య, ఎస్ఆర్ చంద్ర, శ్రీధర్, ఎస్‌వికె.రెడ్డి, సి.నాగరాజు, ఎన్ఎస్.మణ్యం, సుబ్బయ్య పాల్గొన్నారు.

వేగవంతంగా నాడు-నేడు పనులు



ప్రజాశక్తి-పాలసముద్రం: మండలంలోని పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులు నాణ్యతతో ఉండాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బలిజకండ్రిగ జిల్లా పరిషత్తు ఉన్నత, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు నాణ్యతగా చేసి త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అనంతరం కష్ణజమాపురం, శ్రీకావేరిరాజపురం సచివాలయాలను తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ సచివాలయ వ్యవస్థను సక్రమంగా అమలు చేయాలని సూచించారు. స్పందన అర్జీలకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు. జగనన్న గోరుముద్ద పథకాన్ని రోజూ వారికి కేటాయించిన పరిధిలోని పాఠశాలల్లో పరిశీలించి మెనూ ప్రకారం భోజనం పెట్టేలా చూడాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురిసే గ్రామాల్లో ఎక్కడికక్కడ వర్షపు నీరు ఉందని.. వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. శ్రీకావ్యరాజపురం గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్ రికార్డులు సక్రమంగా నిర్వర్తించకపోవడంతో సస్పెండ్ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు బాబు, ఎంపీడీవో విద్యావతి, ఎంఈవో రాజేంద్రప్రసాద్, ఏవో ఢిల్లీ ప్రసాద్, హెచ్ఎం మనోహర్‌నాయుడు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వినాయకం, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరంలోని రాస్ ప్రజాస్వామ్యంలోని వృద్ధులకు జిల్లా వైసీపీ సేవాదళ్ అధ్యక్షులు చొక్కా రెడ్డి జగదీశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అమ్మపల్లి సర్పంచ్ ధనశేఖం వర్మ శుక్రవారం అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులను తల్లిదండ్రులతో సమానంగా చూడాలన్నారు. కార్యక్రమంలో రాస్ కోఆర్డినేటర్ ప్రకాష్, వద్దులు పాల్గొన్నారు.



జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శిగా షేక్‌ఫిరోజ్ అహ్మద్



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: చిత్తూరు జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శిగా బంగారుపాళ్యం మండలానికి చెందిన షేక్ ఫిరోజ్ అహ్మద్ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి చిత్తూరు జిల్లా వక్ఫ్ బోర్డ్ కార్యదర్శిగా ఎన్నుకున్నారని.. తన పదవికి న్యాయం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

తాగునీటి ట్యాంకు ప్రారంభం



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రజల సమస్యల పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ దీప్తి శిరీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మొగిలి వెంకటగిరి పంచాయతీలో తాగునీటి ట్యాంకు ప్రారంభోత్సం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో తాగునీటి సమస్యపై వెంటనే చర్యలు తీసుకుంటున్నామని.. పంచాయతీ నిధులతో తాగునీటి కోసం రూ.90 వేలతో ట్యాంకు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వైస్ సర్పంచ్ కుమార్, వార్డు సభ్యులు ప్రకాష్, జయంతి, వెంకటాచలంశెట్టి, బాలాజీ, శివ తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక మేళాలో విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-వెదురుకుప్పం: వెదురుకుప్పం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన సైన్స్ మేళాలో శుక్రవారం విద్యార్థులు లక్ష్మి(తిరుమలయ్యపల్లి), గీతిక(వెదురుకుప్పం), హేమంత్(దేవళంపేట), చరణ్‌తేజ్(వెదురుకుప్పం), చందు ప్రథమ స్థానంలో నిలిచారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారని స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు గంజాం భ్రమరాంబ, జ్యోత్స్న, శ్యామల, విజయలక్ష్మి, ఉమా మహేశ్వర్, కమలనాభం, పుల్లూరు మురళీరెడ్డి, బండి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతోనే టీడీపీ విజయం



ప్రజాశక్తి-గుడిపల్లి: సమన్వయంతో పనిచేస్తే టీడీపీ విజయం సాధ్యమని.. ప్రతిఒక్కరూ ఓ సైనికుడిలా పనిచేయాలని గుడిపల్లిలో ఆపార్టీ నాయకులు శుక్రవారం గుడిపల్లెలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షులు బాబునాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని.. కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో ప్రజలోలనే ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బాబునాయుడు, బేటప్ప నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి హేమాంబర్ గౌడ్, సుబ్రమణి , ప్రకాష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ విద్యార్థులకు చదువే విలువైన ఆభరణం



ప్రజాశక్తి-కార్వేటినగరం: గ్రామీణ విద్యార్థులకు చదువే విలువైన ఆభరణమని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాని.. పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి విద్యార్థులకు ట్యాబ్‌ల అవసరాన్ని గుర్తించి ఎనిమిదో తగరతి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపీపీ లతాబాలాజీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కుల, మత, ఆర్థిక అసమానతలను తొలగించేందుకు విద్య ఎంతో అవసరమని ముందస్తుగా గుర్తించిన సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేదపిల్లలకు కార్పొరేట్ విద్యను అందించడమే లక్ష్యంగా సీఎం జగన్ కషి చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి పేద విద్యార్థి ఆంగ్లమాధ్యమాన్ని అభ్యసించి ఐఏఎస్, ఐపీఎస్‌లుగా చేరుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ట్యాబ్‌లల్లో అడ్వాన్స్ సిలబస్‌ను పొందుపరచి ఉన్నారని, తల్లిదండ్రులు కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడికి ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. అనంతరం పిల్లలకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, వైస్ ఎంపీపీ మణెమ్మ, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, తహసీల్దార్ అమర్నాధ్, ఎంపీడీవో మోహన్‌మురళీ, ఎంఈవోలు విజయకుమార్, అరుణాచలరెడ్డి, వైవీ వసుమతీదేవి, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ మోహనకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం: మండలంలోని పద్మాపురం సచివాలయం పరిధిలో తెల్లగుండ్లపల్లి, ఎన్ఆర్‌పురం గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేవా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు దేశం మొత్తం ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. నాడు-నేడు, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యా కానుక మొదలగు పథకాల ద్వారా మార్పు తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, మాజీ జడ్పీటీసీ గురువారెడ్డి, సర్పంచ్ దిలీప్‌రెడ్డి, కాలప్ప, మణి, మురుగేష్, చిన్నప్ప, అమతరాజ్, లోకనాథరాజ్, తహసీల్దార్, షబ్బీర్‌బాషా, ఎంపీడీవో కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పల్లెబాట



ప్రజాశక్తి-పుంగనూరు: నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా పల్లెబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర అటవీశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పుంగనూరు మండలంలోని ఏటివాకిలి మొదలు 34 గ్రామాలలో పల్లెబాటలో పాల్గొని పర్యటించారు. మంగళంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకేలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించడానికి పల్లెబాట కార్యక్రమం ద్వారా కార్యాచరణ రూపొందించుకుని నియోజకవర్గంలోని ఒక్కొక్క మండలాన్ని ఎంచుకుని గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు. పర్యటనలో భాగంగా ప్రజలు తమ దష్టికి తీసుకొచ్చిన సమస్యలను సంబంధిత అధికారులకు తెలిపి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, పలమనేరు ఆర్డీవో శివయ్య, రాష్ట్ర జానపద కళల అభివద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ సురేష్, పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ అలీమ్‌బాషా, డీపీవో లక్ష్మీ, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ జ్ఞానప్రసూన, ఏఎంసీ ఛైర్మన్ నాగరాజురెడ్డి, బోయకొండ గంగమ్మ పాలక మండలి ఛైర్మన్ శంకర్ నారాయణ, నాయకులు పెద్దిరెడ్డి, జింకా చలపతి, చంద్రా రెడ్డి యాదవ్, తహసీల్దార్ సీతారాం, ఎంపీడీవో రాజేశ్వరి, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



ప్రజాశక్తి-కార్వేటినగరం: మండల పరిధిలోని పద్మసరస్సులో రైతు దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో రైతులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి యుగంధర్ మాట్లాడుతూ రైతులు మాత్రమే మట్టిని బంగారంగా చూస్తారని.. నేల నుంచి సిరులు పండించే రైతులకు అండగా జనసేన ఉంటుందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వం వస్తే ఆకలి కేకలు, రైతుల ఆత్మహత్యలు ఉండవన్నారు. కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షుడు శోభన్‌బాబు, శ్రీనివాస్, చిరంజీవి, ఉపాధ్యక్షులు నరేష్, విజయ్, సురేష్‌రెడ్డి, లోకేష్, వెంకటేష్, చంద్రశేఖర్, కార్యదర్శులు చంద్రమౌళి, వెంకటేష్, దేవేంద్ర, అనుప్, నాయకులు చిరంజీవి, గంగయ్య, హరీష్, అజిత్, శివ, బాలాజీ, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడుపల్లి: గుడిపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ రైతుల దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ విస్తరణాధికారి నాగరాజు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మహేష్, గుడిపల్లి హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రైతే రాజు అని పుస్తకాల్లో చదువుకుంటామని నిజజీవితంలోనూ నిజం చేసే బాధ్యత ప్రతిఒక్కరూ తీసుకోవాలన్నారు. అనంతరం గుడిపల్లి మండల రైతులను లయన్స్ క్లబ్ సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి సెంథిల్ కుమార్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ సెల్వం, డైరెక్టర్లు మతిన్, శివ, గుడిపల్లి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు సుబ్బు, లెనిన్, లోకేష్, హేమంత్, రైతులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యం



ప్రజాశక్తి-యదమరి: పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళుతోందని జిల్లా పరిషత్ జడ్పీ వైస్ ఛైర్మన్ ధనుంజయరెడ్డి అన్నారు. శుక్రవారం యాదమరి హై స్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకునేందుకు వీలుగా ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో యాదగిరి మండల పరిషత్ అధ్యక్షులు సురేష్ బాబు, ఉపాధ్యక్షులు హరి నారాయణ రెడ్డి, రవీంద్ర, తహసీల్దారు చిట్టిబాబు, ఎంపీడీవో శివరాజ్, ఎంఈవో రుక్మిణి, పాఠశాల కమిటీ ఛైర్మన్ రాజారెడ్డి, సర్పంచులు పళని, ఝాన్సీ, వాసుదేవ రెడ్డి, డేనియల్, రవి, రమేష్, కరుణాకర్, దూర్వాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆర్థికాభివృద్ధికి విద్యయే ఆయుధం

సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం



ప్రజాశక్తి-కేవీబీపురం: సమాజంలో అణగారిన వర్గాల సామాజిక ఆర్థిక అభివద్ధికి విద్య ఒక్కటే ఆయుధమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం కేవీబీపురం మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే ట్యాబులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు సమాజంలో అత్యున్నత స్థాయికి ఎదగాలంటే ఉన్నత విద్యను అభ్యసించాలని.. విద్యా ర్థులు బాల్యం నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకు రావాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ విద్య అందేలా ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకొచ్చారని.. నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. మండలంలోని 575 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్యాబులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మునిలక్ష్మీ, నందకుమార్, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కష్ణయ్య, జడ్పీటీసీ మూర్తి, మునెమ్మ, ఏపీ మోడల్ స్కూల్ ఛైర్మన్ హరిబాబు, సర్పంచుల సంఘ అధ్యక్షుడు రాము, ఎంఈవో లక్ష్మీపతి, ఏపీ మోడల్ స్కూల్ ప్రధానో పాధ్యాయుడు మోహన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంతో దిగుబడులు సాధ్యం

ప్రజాశక్తి-పిచ్చాటూరు: తిరుపతి రాస్ కషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పిచ్చాటూరు మండలంలోని అప్పంబట్టు గ్రామంలో వ్యవసాయంలో డ్రోన్‌లు ఉపయోగించి పురుగుల మందు పిచికారీ చేయడంపై రైతులకు శుక్రవారం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు, ఉప సంచాలకులు ధనుంజయరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన సాంకేతికతతో రైతులకు శ్రమ తగ్గి ఆదాయం సాధ్యమవుతుందని.. కూలీల కొరత ప్రధాన సమస్యగా ఉన్న ప్రస్తుత కాలంలో రైతులు తప్పనిసరిగా వ్యవసాయ యాంత్రీకరణ వైపుగా ఆలోచించి ముందుకు సాగాలని తెలిపారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలకు సంబంధించి భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూ ఢిల్లీ వారు వ్యవసాయ డ్రోన్‌ల వినియోగాన్ని రైతులకు చేరవేయడానికి రాస్ కషి విజ్ఞాన కేంద్రాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో రైతు పొలాల్లో డ్రోన్ వినియోగించి ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో 30 ఎకరాల వేరుశనగ పంటలో డ్రోన్ వినియోగించి పురుగుమందు పిచికారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్‌రెడ్డి, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి సరళ, మండల వ్యవసాయాధికారి సంజీవరెడ్డి, శాస్త్రవేత్త రామ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



చెరువుల వేలంలో..

రూ.80 వేలు ఆదాయం

ప్రజాశక్తి-పాలసముద్రం: వెంగళరాజు పంచాయతీలోని చేపలు పెంచుకునేందుకు నాలుగు చెరువులకు శుక్రవారం వేలం నిర్వహించారు. దీంతో రూ.80 వేలు పంచాయతీకి ఆదాయ వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి సుధా తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లిల్లీ, వైస్ సర్పంచ్ సుమన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: పాతూరునత్తం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని.. పిల్లలు చేతులు శుభ్రంగా ఉండేలా తరచూ కడుక్కోవాలని.. రక్షిత తాగునీటిని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండల పరిధిలోని వేల్కూరులో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమంజనం, సుదర్శన హోమం, నారాయణ హోమం చేపట్టారు. ఆలయ అర్చకులు నరసింహ అయ్యంగార్ సేతుపతి, ఆనందస్వామి, వీరాస్వామి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భారీ ఎత్తున చిత్తూరు పట్టణం నుంచి భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

జిల్లా విద్యాశిక్షణ సంస్థలో క్రిస్మస్ వేడుకలు



ప్రజాశక్తి-కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణ సంస్థ కార్వేటినగరం (డైట్)లో కులమతాలకు అతీతంగా అన్ని రకాల పండుగలను జరుపుకోవడం ఆనవాయితీ అని డైట్ వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్‌రాజు అన్నారు. శుక్రవారం డైట్ ఆడిటోరియంలో ఛాత్రోపాధ్యాయులు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ 5 జిల్లాల నుంచి అన్ని రకాల, మతాలకు చెందిన ఛాత్రోపాధ్యాయులు విద్యనభ్యసిస్తున్నారని, ఆయా మతాలకు సంబంధించిన పండుగలను విద్యార్థులందరూ తారతమ్య బేధాలు లేకుండా ఉత్సాహంగా జరుపుకోవడం డైట్ ఆనవాయితీ అన్నారు. కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు.

బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తి అరెస్టు



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు సీఐ నరసింహారెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. గురువారం టేకుమంద గ్రామం లో బాలికపై అత్యాచారం చేసిన గుణశేఖర్ ను శుక్రవారం సాయంత్రం బలిజిపల్లి క్రాస్ వద్ద అదుపులో తీసుకుని విచారించి అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మద్యం మత్తులో గాయాలు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లె: కామినాయనపల్లి గ్రామానికి చెందిన అశోక్ మద్యం తాగి మత్తులో ఒంటిపైన మద్యాన్ని పోసుకొని అగ్గిపుల్ల వెలిగించడంతో ప్రమాదవశాత్తు మంటలు ఎగసి గాయపడ్డాడు. అతడిని ఆసుపత్రికి తరలించారు.



యువకులు క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: యువకులు ఆరోగ్యంతోపాటు శారీరకంగా బాగున్నప్పుడే మిలిటరీలో రాణించగలరని మేజర్ కె.పెరుమాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం గంగాధరనెల్లూరు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ మైదానంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ సహకారంతో వైసీపీ ఎస్సీసెల్ అధ్యక్షులు మోసస్ ఆధ్వర్యంలో యువకులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ మాట్లాడుతూ సమాజం అభివద్ధి చెందాలంటే యువకులే కీలకపాత్ర పోషిస్తున్నారని, యువకులు ఎప్పుడూ అన్నింట్లోనూ ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. వారియర్ డిఫెన్స్ అకాడమీ ఏటా నిరుద్యోగ యువకులకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి శరీర దఢత్వానికి సంబంధించి ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పరుగు పందెం పోటీల్లో గెలుపొందిన విజేతలకు గోల్డ్ మెడల్, నగదు బహుమతులను అందించారు. కార్యక్రమంలో గంగాధరనెల్లూరు సర్పంచ్ సుబ్రహ్మణ్య, వైస్ ఎంపీపీ హరిబాబు, ఇన్‌ఛార్జి హెచ్ఎం దినకర్, సీహెచ్‌వో శ్రీనివాసులు, సూపర్‌వైజర్ షైలా, ఆర్మీ ఫిజికల్ ట్రైనర్ ప్రవీణ్‌కుమార్, రిటైర్డ్ టీచర్ నరసింహారెడ్డి, నాగరాజు, భరత్ తదితరుల పాల్గొన్నారు.

షికారీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



ప్రజాశక్తి-శ్రీరంగరాజపురం: షికారీల అభివద్ధికి ప్రభుత్వం కషి చేస్తుందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని 50 బసివిరెడ్డిపల్లి షికారీ కాలనీలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. షికారీల్లో అర్హులందరికీ ఇంటి పట్టాలు అందించి గృహనిర్మాణాలకు సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం నూతన దుస్తులు, నిత్యావసర వస్తువులు అందించారు. సర్పంచ్ వరదమ్మ, పాస్టర్ తులసిమణి, ఏసునాదం, డేవిడ్, నాయకులు గండుమణి, బాబు, యోగానందం, చిరంజీవి, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యం'



ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలు, గిరిజనుల సర్వతోముఖాభివద్ధి వైసీపీతోనే సాధ్యమని ఎమ్మెల్సీ, కుప్పం వైసీపీ ఇన్‌ఛార్జి భరత్ అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని ననియాలతాండా గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా సమస్యలపై ఆరా తీసి ప్రభుత్వం వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ వీర్నమల పంచాయతీలో వైసీపీ నాయకుడు చిన్నస్వామి నాయక్ అనారోగ్యంతో మతిచెందడంతో ఆయనకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జడ్పీటీసీ నితిన్ రాఘవరెడ్డి, వైకాపా మండల కన్వీనర్ విజలాపురం బాబు రెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, ననియాల గోవిందప్ప, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే శాంతిపురం అభివృద్ధి

ప్రజాశక్తి-శాంతిపురం: సమిష్టి కృషితోనే శాంతిపురం అభివృద్ధి సాధ్యమని.. ప్రతిఒక్కరూ అభివృద్ధి పనులకు సహకారం అందించాలని ఎంపీపీ వసుంధర కోదండరెడ్డి ఎంపీపీ వసుంధర కోదండరెడ్డి అన్నారు. శుక్రవారం శాంతిపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు 10 శాతమైనా పని చేయడం లేదని..వ్యవహార శైలి ఇలాగే ఉంటే కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ కరోనా కొత్త రకం ప్రబలుతున్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని, ప్రతి పీహెచ్‌సీ పరిధిలో రోజుకు పదిమందికి కరోనా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు, మండల కోఆప్షన్ మెంబర్, ఎంపీడీవో హేమమాలిని, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



గుండెపోటుతో వైద్యాధికారిణి మృతి

ప్రజాశక్తి-యాదమరి: యాదమరి వైద్యాధికారి డాక్టర్ జ్యోతి గుండెపోటుతో శుక్రవారం మతిచెందారు. యాదమరి మండలంలోని సంత గేటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జ్యోతి అనారోగ్య కారణాలతో గత మూడు నెలలుగా సెలవులు ఉన్నారు. ఈనెల ఒకటో తేదీ విధుల్లో చేరారు . ఆమెకు గురువారం రాత్రి కొంత అస్వస్థకు గురి కావడంతో యాదమరి ఆసుపత్రి వైద్య సిబ్బంది వైద్యం అందించారు. అనంతరం వేలూరులోని ప్రైవేట్ వైద్యశాలకు కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందారు.



డాక్టర్ జ్యోతి ఫైల్‌ఫొటో

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: గృహ నిర్మాణాలలో పురోగతి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ మండల అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలె క్టర్ గంగాధరనెల్లూరు మండలంలోని కొత్త వెంకటాపురం గ్రామ సచి వాలయ పరిధిలోని దొడ్డిపల్లి లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. వివిధ దశలలో ఉన్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, తహసీల్దార్ ఇన్బనాధన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.